# స్థానిక అభ్యర్థిని గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే సతీమణి పద్మావతి
- అందోల్‌లో ఇంటింటి ప్రచారం

అందోల్, నవంబర్ 8 : ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి క్రాంతికిరణ్ భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా పంపాలని, అందుకు మనమందరం సమష్టిగా పనిచేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ సతీమణి పద్మావతి అన్నా రు. బుధవారం అందోల్‌లోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులతో మమేకమై ఇంటిటికీ తిరుగుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. అందరం సమష్టిగా పనిచేసి స్థానిక అభ్యర్థిని గెలిపించుకుందాం అంటూ.. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, గెలిచిన తర్వాత అమలు చేయనున్న పథకాలను వివరించారు. మా ప్రాంత బిడ్డ అందరిని కలుస్తూ మంచి చెడులు తెలుసుకుంటాడు.. మా ఓటు క్రాంతికిరణ్‌కే ఏస్తాం బిడ్డ అంటూ స్థానికులు క్రాంతికిరణ్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు భవానీనాగరత్నంగౌడ్, ధనలక్ష్మిఅనిల్, భాగ్యలక్ష్మి, నాయకులు శ్రీధర్, వెంకటేశం, శంకర్, మహేశ్‌యాదవ్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



అందోల్: అందోల్‌లోని పలువార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చంటి పద్మావతి

### బీఆర్ఎస్ లో చేరిన మైనార్టీ యువత

సిర్గాపూర్, నవంబర్ 8 : మండల కేంద్రమైన సిర్గాపూర్‌కు చెందిన మైనార్టీ యువ నాయకులు ఫరూక్, సాజిద్, అబ్బు పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరావు, యాదవరా వు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ మేరకు వారికి గులాబీ కండువా కప్పి స్వాగతించారు. ఇందులో నాయకులు ఫాయాజ్, సమద్, ఫిరోజ్, దుర్కి సురేశ్, మహేందర్ ఉన్నారు.

### రూప్లా తండా, సుర్త్యాతండాలో ఎమ్మెల్యే ప్రచారం

మండలంలోని పరిధి రూప్లాతండా, చందర్, సుర్త్యా, బీబ్యా తండాల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం రాత్రి ప్రచార రథం ద్వారా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా ఘనంగా స్వాగతించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, మునుముందు తండాల మరింత అభివృద్ధిలోకి తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు భారతీబాయి, శాంతీబాయి, సోనాబాయి ఎంపీటీసీలు ప్రేమలాబాయి, లక్ష్మీబాయి రాథోడ్, నాయకులు గ్రామస్తులు ఉన్నారు.



సిర్గాపూర్ : పార్టీలో చేరిన మైనార్టీ యువకులను స్వాగతిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



సిర్గాపూర్ : రూప్లాతండాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్మే, పక్కనే ఎంపీటీసీ, సర్పంచ్



రెఖ్యా నాయక్‌తండా నుంచి తరిలిన ప్రజలు

## నామినేషన్‌కు తరలిన కార్యకర్తలు

మనూరు/కంగ్టి/నాగల్‌గిద్ద/నిజాంపేట్, నవంబర్ 8 : నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నామినేషన్‌కు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. మండలంలోని పలు గ్రామాల నుంచి బుధవారం ఉదయం బీఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీతో నారాయణఖేడ్ చేరుకుని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డితో కలిసి ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లారు. కంగ్టి, నాగల్‌గిద్ద, నిజాంపేట్ మండలాల నుంచి నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం నామినేషన్ వేయడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అశీర్వాదించేందుకు ప్రజ లు స్వచ్ఛందంగా భారీ ఎత్తున తరిలిరావడం బీఆర్ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయమని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.



బొర్గి నుంచి నామినేషన్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బీజేపీ సీనియర్ నాయకుడు బీఆర్ఎస్‌లోకి

నారాయణఖేడ్, నవంబర్ 8: నారాయణఖేడ్ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి ముఖ్య అనుచరుడు షబ్బీర్ అహ్మద్ బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. షబ్బీర్ అహ్మద్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని తన నివాసానికి ఆహ్వానించి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే అతనికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షబ్బీర్ అహ్మద్ మా ట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నారాయణఖేడ్‌ను ఊహించని రీతిలో అభివృద్ధి చేసిందన్నారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఎల్లప్పుడు ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిషలు కృ షి చేస్తున్న భూపాల్‌రెడ్డికి అండగా ఉండాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నజీబ్, పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్ ఉన్నారు.



షబ్బీర్ అహ్మద్‌కు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## కొనసాగుతున్న వలసలు

అందోల్, నవంబర్ 8 : పార్టీ శ్రేణులు మరో 20రోజులు కష్టపడిపని చేసి అందోల్‌లో మెజార్టీ కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం అందోల్‌లో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిపల్లి మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి క్రాంతికిరణ్ టీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలందరూ కష్టపడి పనిచేస్తే రాష్ట్రంలో పార్టీ మళ్లీ ఘన విజయం సాధించి కేసీఆర్ మూడోసారి సీఎం పదవి చేపడుతారన్నారు.



కాంగ్రెస్ నాయకులను పార్టీలోకీ ఆహ్వానిస్తున్న క్రాంతికిరణ్

# 'ఖేడ్' జనసందోహం

- కదం తొక్కిన గులాబీ శ్రేణులు
- నామినేషన్‌కు భారీ ర్యాలీతో వెళ్లిన భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 8 : ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన గులాబీశ్రేణులు, ప్రజలతో నారాయణఖేడ్ పట్టణం జన సందోహమైంది. పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్‌హాల్ నుంచి శివాజీచౌక్, బసవేశ్వరచౌక్, రాజీవ్ చౌక్ మీదుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగగా ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రత్యేక వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ర్యాలీ పొడవునా కార్యకర్తలు ఎమ్మెల్యేపై పువ్వులు వెదజల్లుతూ, హారతిలిస్తూ దీవేనలందించారు. బ్యాండు మేళాలతో ర్యాలీకి తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు నృత్యాలు చేస్తూ, పటాకులు కాల్చుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పట్టణాన్ని గులాబీమయం చేసిన విధంగా కదం తొక్కిన గులాబీ శ్రేణుల ఉత్సాహం విజయోత్సవ ర్యాలీని తలపించింది.



ర్యాలీలో భారీగా పాల్గొన్న జనం

### ప్రాణమున్నంత వరకు ప్రజాసేవ కోసమే..

ర్యాలీని ప్రారంభించే ముందు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తన నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఒక్క పిలుపుతో వేలాదిమంది తరలిరావడం ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి నిదర్శనమన్నారు. ప్రాణమున్నంత వరకు ప్రజాసేవ కోసం అంకితమై పని చేసి తనను ఆదరిస్తున్న ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినప్పటికీ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి నారాయణఖేడ్‌లో గులాబీ జెండాను ఎగురవేయడంతో పాటు హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టాలని కోరారు.

## రెండు రోజుల్లో కేంద్రాన్ని ప్రారంభించాలి

కల్హేర్, నవంబర్ 8: స్త్రీనిధి వినియోగదారుల కేంద్రాన్ని రెండురోజుల్లో ప్రారంభంచకపోతే వేరే వాళ్లకు నియమిస్తామని స్త్రీనిధి ఆర్ఎం మోహన్ రెడ్డి కేంద్రం ఆపరేటర్ మల్‌దొడ్డి స్వప్న సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన స్వప్న కొన్నాళ్లుగా స్త్రీనిధి వినియోగదారుల కేంద్రాన్ని గ్రామంలో కొనసాగిస్తున్నారు. ఆరు నెలలుగా కేంద్రాన్ని కొనసాగించకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఎందుకు కొనసాగించలేకపోతున్నారని నోటిసులు జారీ చేసిన స్పందించలేదన్నారు. దీంతో గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. రెండ్రోజుల్లో వినియోగదారుల కేంద్రాన్ని ప్రారంభించకపోతే ఇతరులకు నియమిస్తామని సూచించామన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, వీఏవో నాగరాజు ఉన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎం మోహన్‌రెడ్డి